

భక్తిశ్రద్ధలతో జరుపుకునేటోళ్లం



హుజూరాబాద్‌రూరల్: బతుకమ్మ పండుగ వచ్చిదంటే భక్తిశ్రద్ధలతో ఉదయం నుంచే బతుక మ్మలను తయారు చేసేందుకు ఊరి శివారుకు పోయి పూలను తెచ్చుకొని బతుకమ్మలను పేర్చే వాళ్లం. బతుకమ్మలను తయారు చేసే సమ యంలో కూడా భక్తితో కొలిచేవాళ్లం.

- మైస బాలమ్మ, కాట్రపల్లి

భక్తితో జరుపుకుంటే బాగు



హుజూరాబాద్‌రూరల్: బతుకమ్మ పం డుగ వచ్చిదంటే ఏ చీరకట్టుకుందో.. ఏ నగ పెట్టుకుందో అని చూడటం, చర్చిం చడం కంటే క్రమపద్ధతిలో బతుకమ్మ ఆడాలి. ఆడంబరం కోసం కాకుండా భక్తి తో బతుకమ్మ ఆడితే బాగుంటుంది.

- నలువల సంధ్య, హుజూరాబాద్

తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చుతాం



హుజూరాబాద్‌రూరల్: బతుకమ్మ పండుగ వచ్చిందంటే ఉదయం నుంచే బతుకమ్మ పేర్చడానికి ఇంట్లోవాళ్లందరం ఒక్కచోట కూర్చుంటాం. తీరొక్క పూలతో బతుకమ్మ లను పేర్చుతుంటే ఎంతో ఆనందంగా ఉంది. బతుకమ్మ పండుగ నాకు చాలా స్పెషల్.

- గద్దల స్నేహ, శాలపల్లి-ఇందిరానగర్

క్లుప్తంగా

పత్తి ధర రూ.6,900

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ కొత్తపత్తి ధర గరిష్ఠంగా రూ.6,900 పలికింది. గురువారం మార్కెట్‌కు 18 వాహనాల్లో 68 క్వింటాళ్ల పత్తిని రైతులు అమ్మకానికి తెచ్చారు. మోడల్ ధర రూ.6,300, కనిష్ట ధర రూ.6,000 పలికింది. పాత పత్తి 14క్వింటాళ్లు రాగా.. రూ.7,350కు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను కార్య దర్శి మల్లేశం పర్యవేక్షించారు

ఫ్యామిలీ హెల్త్‌కార్డు సర్వే

శంకరపట్నం: మండలంలోని అర్కండ్ల గ్రామంలో గురువారం తహసీల్దార్ భాస్కర్ ఫ్యామిలీ హెల్త్ కార్డు సర్వే నిర్వహించారు. సర్వే కోసం నాలుగు టీంలు ఏర్పాటు చేశా మని తెలిపారు. సర్వేలో ఎంపీవో ప్రభాకర్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదిత రులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

వీణవంక: మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గురువారం మం చినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని, చేతి పంపులు, బోర్ బావులు, విద్యుత్ మోటార్ల మరమ్మత్తుపై అవ గాహన కల్పించనున్నామని ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఇరిగేషన్ డీఈఈ మసీయొద్దీన్, బాల రాజ్, రొంటాల శ్రీనివాస్, ఎంపీవో సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబాల్‌పూర్‌లో ఒకరికి డెంగీ

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్ గ్రామంలో ఒకరు డెంగీబారిన పడినట్లు కేశవ పట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి శ్రావణ్ తెలిపారు. వ్యాధిసోకిన వ్యక్తి ఇంటితో పాటు యాభై ఇళ్లలో మందులు స్ప్రే చేశామని, నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందే అవ కాశం ఉందని ప్రతివ్యక్తి పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని సూచించారు. కేశవపట్నం పీహెచ్‌సీలో ఆరోగ్యమహిళా క్యాంపు నిర్వహిం చామన్నారు.

సభ్యత్వ నమోదు పరిశీలన



సుందరగిరిలో బీజేపీ సభ్యత్వ నమోదును పరిశీలిస్తున్న సతీశ్, నాయకులు

చిగురుమామిడి: మండలంలోని అన్ని గ్రామా ల్లో సభ్యత్వ నమోదును వేగవంతం చేయా లని, ప్రతి బూత్ నుంచి రెండు వందల మం దితో సభ్యత్వం చేయించాలని బీజేపీ సభ్యత్వ నమోదు పర్యవేక్షకుడు బొమ్మగాని సతీష్ కోరారు. గురువారం మండలంలోని కొండా పూర్, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ, గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలిసి పర్యటిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... 15వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు అవకాశం ఉం దన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, నాయకులు అచ్చ రవీందర్, కంది శంకర్, పడాల శ్రీనివాస్, నిమ్మ రమాకాంత్‌రెడ్డి, మాడిశెట్టి కిరణ్, శ్రీమం తుల వెంకటస్వామి, తులాయిల వెంకన్న, కాశ వేని రమేశ్, దాసరి సాగర్‌రెడ్డి, పీరాల రవీంద ర్, గంద్రత్ రామన్న, రాజయ్య పాల్గొన్నారు.

నియామకం



నియామక ఉత్తర్వులు అందిస్తున్న అశోక్‌గౌడ్

చిగురుమామిడి: మండలంలోని ముదిమాణి క్యం గ్రామానికి చెందిన అడ్వకేట్ బోయిని ఆనంద్‌ను టీపీసీసీ లీగల్ హ్యూమన్‌రైట్స్, ఆర్టీఐ కన్వీనర్‌గా నియమిస్తూ టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆనంద్‌కు పొన్నం అశోక్ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆనం ద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో లీగల్ హ్యూమన్‌రైట్స్ విభాగాన్ని అప్పగించినం దుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తామన్నారు. ఆనంద్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసంద ర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు.

మేఘన దళిత జాతికి ఆదర్శం

హుజూరాబాద్‌రూరల్: డీఎస్సీలో మొదటి ర్యాం కు సాధించిన మేఘన దళిత జాతికి ఆదర్శ మని, ప్రతి దళిత కుటుంబం ప్రభుత్వ ఉద్యో గం సాధించాలని రాష్ట్ర ఇన్‌చార్జి అట్రాసిటీ కన్వీనర్ తిప్పారపు సంపత్ అన్నారు. గురు వారం ఎస్జీటీలో జిల్లాలో ఫస్ట్ ర్యాంకు సాధిం చిన మండలంలోని చెల్పూర్‌కు చెందిన శనిగ రపు మేఘనను ఘనంగా ఆయన సన్మానిం చారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యద ర్శి రవితేజ, కాంగ్రెస్ మహిళా విభాగం మం డల అధ్యక్షురాలు లావణ్య, ఆటో యూనియన్ అధ్యక్షుడు గణపతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై లారీలు.. ఇబ్బందుల్లో వాహనదారులు



మానకొండూర్‌రూరల్: అనేక వ్యయప్రయాసలతో మానకొండూర్ నుంచి జమ్మికుంటకు డబుల్ రోడ్డు పూర్తయింది. ఏడాది గడవక ముందే గ్రానైట్, ఇసుక వాహనాలతో అక్కడక్కడ రోడ్డు గుంతలమ యంగా తయారైంది. ఇటీవల మండలంలోని ఊటూర్‌లో ఇసుక రీచ్ ప్రారంభమైంది. దీంతో నిత్యం వందలాది వాహనాలు రోడ్డుపై నుంచి వెళ్తు న్నాయి. ఊటూర్‌కు చేరుకోవటానికి ముందుగా లారీలు పోచంపల్లి నుంచి పచ్చునూర్ వరకు సుమారుగా 3కి.మీ మేర రోడ్డుపై ఒక వైపు నిలిపి వేయడంతో ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలను ఇష్టారీతిన నిలపడం తో ప్రమాదాలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం రోడ్డుకు ఇరువైపులా లారీలను నిలపడంతో ఆర్టీసీ బస్సు వెళ్లలేక ప్రయాణికులను పచ్చునూర్ చౌరస్తాలో దించి వెళ్లిన సంఘటన చోటుచేసుకుం ది. మైనింగ్ అధికారులు రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేయకుండా తక్షణమే చర్యలు తీసు కోవాలని, పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి-సుందరగిరి గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రహ దారిపై పెద్ద గుంత ఏర్పడింది. అక్కడక్కడ బీటీ కొట్టుకుపోయి గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. ఆరు నెలల క్రితం బొమ్మనపల్లికి చెందిన వ్యక్తి బైక్ పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇప్పటికైనా గుంతలను పూడ్చాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

ఈ సమస్యపై స్పందించాల్సిన అధికారి

రాజశేఖర్, ఏఈ ఆర్అండ్‌బీ, మానకొండూర్ డివిజన్ సెల్ నం : 9440818867

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664



హుజూరాబాద్ కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదుల నిరసన

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని కోర్టు ఎదుట గురువారం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మట్టెల తిరుపతి ఆధ్వర్యంలో న్యాయవాదులు నిర సనన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 28న హైదరాబాద్ లోని సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహ్మద్ అబ్దుల్ ఖలీం అనే న్యాయవాదిపై పోలీసుల దాడి హేయమైన చర్య అని న్యాయ వ్యవస్థను కించపరిచే లా వ్యవహరించిన పోలీసులను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. నిరసనలో న్యాయ వాదులు పులుగు లింగారెడ్డి, నల్లా భూమిరెడ్డి, అరుణ్‌కుమార్, నర్సింహస్వామి, శ్రీనివాస్, లింగ మూర్తి, భానుకిరణ్, రాజేందర్, మురళి, మౌనిక, సౌమిత్ర, హరిహరణ్, కల్యాణ్, కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

మండపాల్లో కొలువుదీరిన దుర్గామాత

చొప్పదండి, హుజూరాబాద్, మానకొం డూర్ నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో అందంగా అలంకరించిన మండపాల్లో గురువారం దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠిం చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ వారిని ఊరేగింపుగా తీసుకువచ్చి మండపా ల్లో ప్రతిష్ఠించారు. వేద పండితులు పూజలు నిర్వహించారు. దుర్గామాత మాలధారణ భక్తులు పూజల్లో పాల్గొన్నారు. మొదటి రోజు దుర్గాదేవి బాలత్రిపుర సుందరి అవ తారంలో భక్తులకు దర్శనం గావించారు. భక్తులు, దంపతులు అమ్మవారిని దర్శించు కొని మొక్కులు చెల్లించుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



తిమ్మాపూర్: నుస్తులాపూర్‌లో మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు దంపతులు, భక్తుల పూజలు



మానకొండూర్‌లో కొలువుదీరిన దుర్గామాత



జమ్మికుంట పట్టణంలో భక్తుల పూజలు



చొప్పదండి పట్టణంలో..



ఇల్లందకుంటలో భక్తుల పూజలు



చిగురుమామిడి: చిన్నముల్కనూర్‌లో...



శంకరపట్నం: కొత్తగట్టులో పూజలు

ఐటీ మంత్రిని కలిసిన వాణిజ్య పన్నుల శాఖాధికారులు

హుజూరాబాద్‌రూరల్: హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబును గురు వారం వాణిజ్య పన్నులశాఖాధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. వాణిజ్య పన్నులశాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజిహిద్ హుస్సేన్ మాట్లాడుతూ... వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీవోలకు గెజిటెడ్ హోదా కల్పిం చాలన్నారు. రెండేళ్ల పీఆర్సీని క్లియర్ చేయాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖాధికారులు ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, అజయ్‌కుమార్ ఉన్నారు.



మంత్రిని శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న అధికారులు

నిబంధనలు పాటించకుంటే చర్యలు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ నుంచి ఫ్లై ఓవర్, బస్టాండ్ ఇరువైపులా ఉన్న షాపుల యాజమానులకు పార్కింగ్ సమస్యలపై టౌన్ సీఐ వరగంటి రవి గురువారం రాత్రి అవగాహన కల్పిం చారు. రోడ్డుపై నిబంధనల మేరకు వాహనాలు పార్కింగ్ చేయాలని, ఇతర దుకాణాల వద్ద వాహ నాలు నిలపొద్దన్నారు. నిబంధనలు పాటించకుంటే షాపు యజమానులకు నోటీసులు జారీ చేసి చట్టప రమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్ర మంలో ఎస్ఐ ఆరోగ్యం, పోలీసులు, షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.



షాపుల యజమానులతో మాట్లాడుతున్న జమ్మికుంట టౌన్ సీఐ వరగంటి రవి

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో ఎస్సై వివేక్, విద్యార్థులు



ర్యాలీలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

తిమ్మాపూర్: స్వచ్ఛభారత్ ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టో బర్ 2 వరకు నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవా కార్య క్రమాల్లో భాగంగా మండలంలోని రామకృష్ణకాలనీ వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ఎండీ ఎస్సై తాండ్ర వివేక్ హాజరై వలంటీర్లను అభినందించారు. అలాగే వలంటీర్లతో కలిసి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గిం చాలని సూచించారు. దుకాణ యజమానులకు ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, క్లాత్ బ్యాగులను పంచుతూ పర్యావరణాన్ని రక్షిం చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల జన రల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ జి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.సాయినాథ్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

గన్నేరువరం: గన్నేరువరంలో వివిధ పంటలను వ్యవసాయశాఖ డివిజన్ అధికారి శ్రీధర్ గురు వారం పరిశీలించారు. అనంతరం రైతువేదికలో వ్యవసాయశాఖ అధికారులతో సమావేశమ య్యారు. 16 గ్రామ పంచాయతీల్లో పంటల వివ రాలు, ఎరువుల సరఫరా, ఫెస్టిసైడ్స్ క్రయవిక్రయా లను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కిరణ్మయి, ఏఈవో ప్రశాంత్, డీలర్ ప్రశాంత్ పాల్గొన్నారు.



గన్నేరువరంలో వరిని పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీధర్

మంత్రి 'పొన్నం'కు నాయకుల వినతి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవిస్తున్న కాంగ్రెస్ నాయకులు

శంకరపట్నం: మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వా లని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శంకరపట్నంలోని కాంగ్రెస్ నాయకులు గురు వారం కలిసి విన్నవించారు. 35 ఏళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తలకు కాపాడుకుంటూవస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, సీనియర్ నాయకుడు మాజీ జెడ్పీటీసీకి నామినేటెడ్ పదవి కేటాయించాలని మండల అధ్యక్షుడు బస్వయ్య, మల్లారెడ్డి, ప్రభాకర్, కుమార్, గట్టు తిరుపతి, నాంపల్లి తిరుపతి తదితరులు కోరారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, తదితరులు

తిమ్మాపూర్: మండలంలోని మొగిలిపాలెం గ్రామానికి చెందిన కాల్వ మధు భార్య సుమలత ఇటీవల క్యాన్సర్‌తో మృతిచెందింది. పేద కుటుంబం కావడం తో బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి గ్రామస్తులను కోరారు. దీంతో పలువురు దాతలు ముం దుకు వచ్చి విరాళం అందించారు. మొత్తం రూ.80 వేలు సేకరించి మొత్తాన్ని బాధిత కుటుంబానికి గురువారం అందించారు. గ్రామస్తులు అందించిన సహ కారానికి బాధిత కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుకపల్లి సంపత్, జొన్నగడ్డ లింగయ్య, చెన్నబోయిన రవి, మల్లయ్య, శ్రీనివాస్, కేశవులు, రజాక్, మహేశ్, మల్లేశ్, విజయ్, శ్రావణ్, పోచయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ ఆటలు ఆడేది లేదు



నిరుపయోగంగా కేశవపట్నంలోని క్రీడాప్రాంగణం

శంకరపట్నం: మండలంలోని ఆయా పాఠశాలల క్రీడా మైదానంలో, ఇతర ప్రదేశాల్లో లక్షలు వెచ్చించి నిర్మించిన క్రీడాప్రాంగణాలు నిరుపయోగంగా ఉం ది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాప్రాంగణాలను నిర్మించింది. ప్రభుత్వ స్థలం కేటాయించి కేవలం కమాన్ బోర్డు ఏర్పాటు చేసింది. పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ కేశవపట్నం పాఠశాల మైదానంలో మొరం పోయించి నేలను చదును చేయించారు. ఆయన కొడుకు నందన్ స్మార కార్థం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు మైదానంలో నిర్వహిస్తున్నారు. కేశవపట్నం లోని స్కూల్ క్రీడామైదానాల్లో ఆటలు ఆడుతున్నారు కానీ అన్ని గ్రామాల్లో ని క్రీడా ప్రాంగణాల్లో ఆటలు ఆడరాకుండా నిరుపయోగంగా ఉంటున్నాయి.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
ఏజెంట్ మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రమేష్, ACO - 7997958214
టోల్ ఫ్రీ నం. : 1800 425 9899